# కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ చీకట్లోకే..



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చందర్

- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్

అంతర్గాం, నవంబర్ 27: కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ చీకట్లోనే మగ్గాల్సి వస్తుందని రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి పేద్దంపేట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రాంతాన్ని, ప్రజల జీవితాలను నాశనం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. పచ్చగున్న తెలంగాణలో చిచ్చు పెట్టేందుకు ఆంధ్రా పార్టీలు కుట్రలు మెదలుపెట్టాయన్నారు. నాడు కరెంట్ కోతలతో అల్లడిపోయిన తెలంగాణ రైతులు నేడు సీఎం కేసీఆర్ పాలనలో హాయిగా బతుకుతున్నరనారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కరెంట్ 3 గంటలు మాత్రమే ఉంటుందనారు. పేద్దంపేట్ గ్రామంలో దశాబ్దాల కాలంగా ఎదురు చూస్తున్న రైతులకు కుర్సీకం భూముల పట్టాలు మంజూరు చేయించామని తెలిపారు. సకల వర్గాల సంక్షేమం కోసం నిత్యం శ్రమిస్తున్న సీఎం కేసీఆర్ రుణం తీర్చుకోవాలని, ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఆముల నారాయణ, సర్పంచ్‌లు బండారి ప్రవీణ్, భాగ్యమ్మ గురువయ్య, వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మీమహేందర్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు దివాకర్, మండల కోఆప్షన్ సభ్యులు గౌస్‌పాషా, ఎంపీటీసీ కొలిపాక శరణ్య మధుకర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, మహేశ్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు ఓటు వేసి ఆశీర్వదించండి

- మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు



మాట్లాడుతున్న పుట్ట మధు

యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 27 : ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు కోరారు. వెంకట్రావుపల్లిలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదన్నారు. మాట తప్పడం కాంగ్రెస్ పార్టీ నైజమని విమర్శించారు. వెంకట్రావుపల్లిలో ప్రజలు సింగరేణి నుంచి వెలువడే బ్లాస్టింగు, దుమ్ము ధూళి వల్ల అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైన ఇచ్చిన మాటా ప్రకారం సింగరేణి స్థలంలో నిర్మించుకున్న ఇండ్లకు పట్టాలు ఇప్పించానని గుర్తు చేశారు. మరోసారి ఆశీర్వదించి ఓట్లేసి గెలిపిస్తే కేసీఆర్ ప్రవేశపెట్టిన సొంతింటి నిర్మాణానికి కృషి చేస్తానని చెప్పారు. సోషల్ మీడియాలో తనపై తప్పుడు విమర్శలు చేస్తూ రాజకీయంగా సమాధి చేయాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా ఓడిపోయినా, జడ్పీ చైర్మన్‌గా నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ చెప్పే మోసపూరిత మాటలు నమ్మవద్దని కోరారు. ఆయన వెంట జడ్పీటీసీ శారద, దాసరి రాయమల్లు, బుర్ర ముత్యాలు గౌడ్, అయిలి శ్రీనివాస్, బూడిద సమ్మయ్య, బూడిద ఓదెలు, కోండ్ర స్టాలిన్ గౌడ్, కండెం సురేశ్, పాశం శ్రీనివాస్, జక్కుల దామోదర్ రావు, నాచగోని దశరథమ్ గౌడ్, ఎడ్ల శ్రీనివాస్, పరకాల ప్రశాంత్‌గౌడ్, ఆర్‌బీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఓటేసే పథకాలు అందవు

- టీబీజీకేఎస్ డివిజన్ ఉపాధ్యక్షుడు అయిలి శ్రీనివాస్



మాట్లాడుతున్న టీబీజీకేఎస్ డివిజన్ ఉపాధ్యక్షుడు అయిలి శ్రీనివాస్

యైటింక్లయిన్‌కాలనీ, నవంబర్ 27 : అస్లెంబీ ఎన్నికల్లో పొరపాటున కాంగ్రెస్ ఓటు వేస్తే అభివృద్ధి అరవై ఏండ్ల వెనక్కి వెళ్తుందని, టీబీజీకెఎస్ డివిజన్ ఉపాధ్యక్షుడు అయిలి శ్రీనివాస్ అన్నారు. పట్టణ అధ్యక్షుడు మేడి సదానందం, కార్పొరేటర్లు సాగంటి శంకర్, మందల కిషన్‌రెడ్డిలతో ప్రెస్ భవన్‌లో మాట్లాడారు. అరవై ఏళ్ల కాంగ్రెస్ పాలన తీరుపై మండిపడ్డారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన కేసీఆర్ పదేళ్ల పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్మించి మోసం చేసి గోసపెడుతుందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ విద్యుత్ కోత లేకుండా నిరంతరం 24గంటల కరెంటు ఇస్తుంటే కాంగ్రెస్ అధికారంలో వున్న కర్ణాటకలో కరెంటు ఎప్పుడు వస్తుందో, పోతుందో తెలియని దీనస్థితిలో ప్రజలు అల్లాడుతున్నారని గుర్తు చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు స్వయం గా రైతులకు 3గంటల కరెంటు ఇస్తే సరిపోతుందని, 10హెచ్‌పీ మోటార్ పెట్టుకోవాలని అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగిస్తామని చెబుతున్న విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల సంక్షేమం, అభివృద్ధి, యువతకు ఉద్యోగాల కల్పన, పాడిపరిశ్రమల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీఆర్ఎస్‌ను మరోసారి ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ నాయకుల మాటలు విని మోసపోకుండా ఆలోచించి ఈ నెల 30న కారు గుర్తుకు ఓటేసి చందర్‌ను గెలిపించాలని కోరారు. సమావేశంలో ఎరవెల్లి గోపాల్‌రావు, కోండ్రస్టాలీన్‌గౌడ్,ఎంఎ గౌస్ పాషా, నాచగోని దశరథమ్‌గౌడ్, దాసరి బాలరాజు, గూడెల్లి రాంచందర్, దాసరి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, పులి రాకేష్, కుమార్‌నాయక్, పరకాల ప్రశాంత్‌గౌడ్, సారయ్యనాయక్, దాసరి రాజమౌళి, సుంకరి విజయ్‌కుమార్, రఫీక్, పాషా, బాదే రవితేజ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ కండువా కప్పడుతున్న డిప్యూటీ మేయర్

## బీఆర్ఎస్‌లో చేరిక

జ్యోతినగర్, నవంబర్ 27: ఎన్టీపీసీ పట్టణ పరిధి ఐదో డివిజన్ మల్కాపూర్‌లో మున్నూరు కాపు కులస్తులు 80మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మల్కాపూర్‌లో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జనగామ శంకర్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి రామగుండం నగరపాలక డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు హాజరయ్యారు. బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో పెంటకుమార్, వొల్లపు సాయి, రాజు, మేనం సత్తయ్య, తోట నారాయణ, తోట హరి, సంజీవ్, రాంపెల్లి లక్ష్మణ్, రాయమల్లు, సతీశ్, తదితరులు ఉండగా, ఇక్కడ మున్సిపల్ కార్పొరేటర్లు కృష్ణవేణి, రమణారెడ్డి, నాయకులు ఈదునూరి పర్వతాలు, శంకర్, విజయ్‌గౌడ్, తోట సురేశ్, వీరాలాల్, వంశీ, మల్లేశ్, కిషోర్, శంకర్‌గౌడ్, విజయ్, నారాయణ, రాంబాబు ఉన్నారు.

## ఎన్టీపీసీ గేట్‌లో బాధిత కుటుంబాల నిరసన



నిరసన తెలుపుతున్న బాధిత కుటుంబాలు

జ్యోతినగర్, నవంబర్ 27: రామగుండం ఎన్టీపీసీలో వారసత్వ ఉద్యోగాల కోసం లేబట్‌గేట్ వద్ద బాధిత కుటుంబాలు సోమవారంబ నిరసన వ్యక్తం చేశాయి. తమకు రావాల్సిన ఉద్యోగాలను యాజమాన్యం దక్కకుండా చేస్తున్నదని, బయటి వారిని పెట్టుకొని అన్యాయం చేస్తున్నదని ఆరోపించారు. సంబంధిత అధికారుల వద్దకు రెండేండ్లు తిరిగినా మీ స్థానాలో ఇతరులు వచ్చారని పేర్కొనడం సరికాదన్నారు. తమకు న్యాయం కావాలంటూ కార్మికులు, కార్మిక సంఘాల నాయకులను వేడుకున్నారు. స్పందించిన ఎన్టీపీసీ జేఏసీ నాయకులు వారికి అండగా నిలిచారు. బాధిత కుటుంబాలకు లభించే వారసత్వ ఉద్యోగాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే బాధితులను ఉద్యోగాలకు తీసుకోవాలన్నారు. ఇక్కడ జేఏసీ నాయకులు చిలుక శంకర్, నాంసాని శంకర్, రాజమల్లయ్య, సీహెచ్ సత్యం, లక్ష్మణ్, వెంకటస్వామి, నాగభూషణం, సత్యం, శ్రీనివాస్, బాధిత కుటుంబాలు జీ రాజమణి, రవిజేత, నవలత, సాలమ్మ, మమత, ఎల్లమ్మ, తదితర కుటుంబ వారసులు ఉన్నారు.

## నిబంధనలమేరకే ప్రకటనలివ్వాలి

- అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాలి
- పెద్దపల్లి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి టౌన్, నవంబర్ 27: పెద్దపల్లి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల తరుపున నవంబర్ 29, 30న ఎన్నికలకు సంబంధిన పత్రిక ప్రకటనలు ఇవ్వాల్సిన వారు జిల్లా కేంద్రంలోని ఎంసీఎంసీ అనుమతి తీసుకొవాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం మంథని నియోజకవర్గంలో పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి రామగుండం, పెద్దపల్లి నియోజకవర్గంలో సాయంత్రం 5 గంటల నుంచి సైలెన్స్ పిరీయడ్ పాటించాలని, ఈ సమయంలో ఫలితాలను ప్రభావితం చేసే వార్తలను మీడియాలో ప్రసారం చేయడానికి వీలులేదని తెలిపారు. ఫలితాల వివరాలు వెల్లడించడం, పత్రికల్లో ప్రచురించడం, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేయడం, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లవద్దని సూచించారు. లేదంటే చట్టపరమైన చర్యలకు బాధ్యులవుతారని పేర్కొన్నారు.

## అభివృద్ధిని చూసి అభ్యర్థిని గెలిపించండి

- రామగుండం బల్దియా కో-ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను



ప్రచారం చేస్తున రామగుండం బల్దియా కో-ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను

కోల్‌సిటీ, నవంబర్ 27: రామగుండం నియోజక వర్గంలో ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి అభ్యర్థిని గెలిపించాలని రామ నగర పాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్‌కు మద్దతుగా సోమవారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. మహిళలను కలిసి సీఎం కేసీఆర్ మేనిఫెస్టోను వివరించారు. అర్హులైన ప్రతి మహిళకు నెలకు రూ.3వేలు జీవన భృతి, రూ.400లకే వంట గ్యాస్ సిలిండర్, కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా లాంటి ఎన్నో పథకాలు అమలు కావాలంటే 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నియోజక వర్గంలో మరింత అభివృద్ధి జరగాల్సి ఉందని ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో పలువురు మైనార్టీ మహిళలు పాల్గొన్నారు.